అంబేద్కర్‌ను అవమాన పరిచిన చరిత్ర

కాంగ్రెస్‌కు ఉంది

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మర్రి శశిధర్‌రెడ్డి

వికారాబాద్, ఏప్రిల్ 18: అంబేద్కర్‌ను అడుగడుగునా అవమానపరిచిన నీచమైన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి ఉందని మాజీ ఎమ్మెల్యే మర్రి శశిధర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని మా శారదా హాస్పిటల్ లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో భాగంగా పార్టీ జిల్లా అధ్యక్షుడు కొప్పుల రాజశేఖర్ రెడ్డి అధ్యక్షతన మేధావుల సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక అసమానతలు పోవాలంటే ప్రతీ భారత పౌరునికి విద్యా మొదటి ప్రాధాన్యతగా ఇవ్వాలన్నారు. ప్రభుత్వాలు అందుకు కృషి చేస్తూ ఆచరణలో పెట్టాలన్నారు. అంబేద్కర్ అనుభవించిన వివక్ష, అవమానాలను భావి తరాలు అనుభవించరాదని ఆరాటపడ్డారన్నారు. అంబేద్కర్ అనుభవించిన వివక్షత భారత చరిత్రపై మాయని మచ్చగా మిగిలిపోయిందన్నారు. గాంధీ కుటుంబం అంబేద్కర్‌ను ఆయన రచించిన రాజ్యాంగాన్ని పార్టీ ఉనికిని కాపాడుకోవడం మాత్రమే ఆ మహనీయున్ని అడ్డుపెట్టుకుంటున్నారని మండిపడ్డారు. మర్రి చెన్నారెడ్డి, అంబేద్కర్ అందించిన స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఉద్యమం చేశారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కాంగ్రెస్ పార్టీ పూర్తిగా వ్యతిరేకించిందని మండిపడ్డారు.

తాండూరు, ఏప్రిల్ 18: 'గుడ్‌ఫ్రైడే'ను పురస్కరించుకొని క్రైస్తవులు శుక్రవారం తాండూరు నియోజకవర్గంలోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. తాండూరు పట్టణంతో పాటు తాండూరు, యాలాల, బషీరాబాద్, పెద్దేముల్ మండల పరిధిలోని చర్చిల్లో క్రిస్టియన్స్ ఏసు క్రీస్తును స్తుతిస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. 40 రోజుల పాటు ఉపవాస దీక్షలు బూనిన పలువురు ప్రత్యేక ప్రార్థనలు చేసిన అనంతరం విరమించారు.

టెట్ పై ఉచిత అవగాహన సదస్సు

వికారాబాద్, ఏప్రిల్ 18 : వికారాబాద్ పట్టణంలోని ఏకేఆర్ స్టడీ సర్కిల్లో టెట్ పరీక్ష పై ఉచిత అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు డైరెక్టర్ బి.వి రమణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని శివరాం నగర్ కాలనీలోని హనుమాన్ దేవాలయం పక్కన గల హాల్ లో ఈ నెల 21 సోమవారం ఉదయం 9:30 గంటలకు అవగాహన సదస్సు ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సదస్సుకు శ్రీకాకుళానికి చెందిన తెలుగు అధ్యాపకులు వేణుగోపాల్ హాజరవుతారన్నారు. బి.ఎడ్, డి.ఎడ్ పూర్తిచేసిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియో గం చేసుకోవాలని ఆయన సూచించారు.

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన

పరిగి: జాగ్రత్తలను వివరిస్తున్న ఫైర్ ఆఫీసర్ సేవ్యానాయక్

వికారాబాద్‌లో అవగాహన కల్పిస్తున్న ఫైర్ సిబ్బంది

పరిగి, ఏప్రిల్ 18 : ఆసుపత్రుల్లో అగ్నిమాపక పరికరాలు ఎల్లప్పుడూ పనిచేసేలా అందుబాటులో ఉంచుకోవాలని పరిగి స్టేషన్ ఫైర్ ఆఫీసర్ సేవ్యానాయక్ సూచించారు. అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా శుక్రవారం పరిగిలోని సర్కారు దవాఖానలో అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రి ఫ్లోర్‌లను ఫైర్ కంపార్ట్‌మెంట్‌లుగా విభజించి అగ్ని ప్రమాదాలు వ్యాపించకుండా జాగ్రత్త పడాలన్నారు. చెత్త, చెదారం పోగవ్వకుండా ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఆసుపత్రుల్లో వాడే గ్యాస్ నిలువ చేయడంలో జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. ర్యాంపులు, మెట్లకు అడ్డుగా ఎలాంటి సామాగ్రి ఉంచరాదన్నారు. అత్యవసర పరిస్థితులలో భవనం నుంచి బయట పడడానికి, అత్యవసర మార్గాలు తెలుపడానికి సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. బ్యాటరీ బ్యాకప్‌తో కనీసం 90 నిమిషాలు పనిచేసే విధంగా ఎమర్జెన్సీ లైటింగ్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఫైర్ అలారం విన్న వెంటనే భవనాన్ని ఖాళీ చేయాలని, ఎలాంటి ఆదేశాల కోసం ఎదురుచూడరాదని తెలిపారు. అగ్నిప్రమాదాలు జరిగినపుడు తీసుకోవాల్సిన చర్యలపై ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది చంద్రమోహన్, మొగులయ్య, పాండురంగం, వెంకటేశం, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

కొడంగల్: అగ్ని ప్రమాపక వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం పట్టణంలోని సందీప్ భారత్ గ్యాస్, గ్రామీణ మిత్రక్ ఎల్‌పీజీ గోడౌన్‌ను తనిఖీ చేసి సిబ్బందికి అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్థానిక ఫైర్ స్టేషన్ అధికారి ప్రభాకర్ మాట్లాడుతూ అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ఆందోళన చెందకుండా ఉపాయంతో ప్రమాదాన్ని ఎదుర్కొనే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్యాస్ సిలెండల్‌లో మంటలు చెలరేగితే ఏవిధంగా అదుపు చేసుకోవ చ్చో డెలివరీ బాయ్‌లకు ప్రత్యక్షంగా ప్రయోగాత్మకంగా చేసి చూపిం చారు. గ్యాస్ సిలెండర్ ఇంటికి డెలివరీ చేసే సమయంలో వారికి తగు జాగ్రత్తలు తీసుకునే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. అగ్ని ప్రమాదం జరిగితే వెంటనే ఫైర్ స్టేషన్ 8712699360 ఫోన్ నంబర్‌కు సమాచారం అందించాలన్నారు. వెంటనే ఫైర్ సిబ్బంది చేరుకొని మం టలను అదుపు చేసి ప్రమాదాన్ని నివారించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది సయ్యద్ మతీన్, శ్రీనివాస్, చంద్రయ్య, రాధాకృష్ణ, శివప్రసాద్, సురేందర్ జీలతో పాటు ఎల్‌పీజీ గ్యాస్ ఏజన్సీ నిర్వాహకులు , సిబ్బంది పాల్గొన్నారు.

వికారాబాద్: అగ్ని ప్రమాదాల పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని వికారాబాద్ ఫైర్ స్టేషన్ ఆఫీసర్ ధనుంజయస్వామి తెలిపారు. శుక్రవారం మోమిన్‌పేట మండల పరిధిలోని పెన్నార్ కంపెనీలో అగ్ని ప్రమాదలపై కార్మికులకు అవగాహన కల్పించారు.

మురుగు నీటిలో మిషన్ భగీరథ పైప్ లైన్

బంట్వారం, ఏప్రిల్ 18: మండల పరిధిలోని సల్బత్తాపూర్ గ్రామ ఎస్సీ కాలనీలోని ప్రధాన రోడ్డులో సీసీ రోడ్డు ఉన్నప్పటికీ మురుగు నీరు ప్రవహించేందుకు కాలువ లేకపోవడంతో నీరంత రోడ్డుపైనే ప్రవహిస్తుంది. అంతే కాక ఇక్కడే ఇంటింటికీ తాగు నీరు అందించే మిషన్ భగీరథ నీటిపైపు సైతం మురుగు నీటిలో ఉంది. సీసీ రోడ్లు వేస్తున్నా, మురుగు కాలువల నిర్మాణంపై దృష్టి పెట్టడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. ఇక్కడ ప్రధానంగా మురుగు నీరు ప్రవహించేందుకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం ఉండాలని వారు కోరుతున్నారు. ప్రతి ఇంటి నుంచే వచ్చే నీరంత సీసీ రోడ్డుపై నుంచే ప్రవహించడంతో నడిచేందుకు సైతం ఇబ్బందులు అవుతున్నాయని వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, మురుగు నీరు రోడ్లపైన ప్రవహించకుండా చూడాలని కోరుతున్నారు. అదే విధంగా మురుగు నీటి కాలువలు నిర్మించేల చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

అధికారులు మొద్దు నిద్ర వీడాలి

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

చికిత్స పొందుతున్న వారిని పరామర్శిస్తున్న మెతుకు ఆనంద్

వికారాబాద్, ఏప్రిల్ 18: వర్షం, ఈదురు గాలికి వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కొత్త గడి సమీపంలో ట్రాక్టర్ పై వెళ్తున్న శేఖర్ రెడ్డి, వాజిద్‌లపై రోడ్డు పక్కనే ప్రమాదకరంగా ఉన్న భారీ చెట్టు విరిగి పడిందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ తెలిపారు. దీంతో ఒకరికి వెన్నుపూసకు మరొకరికి తలకు తీవ్ర గాయాలు కావడంతో వికా రాబాద్‌లోని మెడిక్యూర్ దవాఖానలో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. బాధితులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కూడా అధికారుల నిర్లక్ష్యం కారణంగా చెట్లు విరిగిపడి మరణాలు సంభవించిన సంఘటనలు ఉన్నాయన్నారు. కొన్ని సందర్భాల్లో విద్యుత్ తీగలపై చెట్లు విరిగిపడటం వల్ల కరెంట్ షాక్ తగిలి ప్రజలు మరణించారన్నారు. మరికొన్ని సంద ర్భాల్లో, రోడ్లపై చెట్లు విరిగిపడటం వల్ల ప్రమాదాలు జరిగి మరణాలు సంభవించాయన్నారు. ఇలా అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజలకు తీవ్ర ఆస్తి నష్టం , ప్రాణ నష్టం సంభవిస్తుందని మండిపడ్డారు. వికారాబాద్ నియోజకవర్గంలో చాలా ప్రదేశాలలో చెట్ల కొమ్మలు విద్యుత్, తీగలకు తాకుతూ అత్యంత ప్రమాదకరంగా ఉన్నాయన్నారు. వీటిని వెంటనే తొలగించకుంటే వర్షాకాలంలో ప్రమాదం పొంచి ఉందని సూచించారు. కాబట్టి ఎక్కడైతే చెట్ల కొమ్మలు వేలా డుతూ, విద్యుత్ తీగలకు తాకుతూ అత్యంత ప్రమాదకరంగా ఉన్నాయో వాటిని వెంటనే తొలగించాలన్నారు. ఇతర కారణాల వల్ల వేర్లు కుళ్లిపోయి బలహీనంగా తయారైన చెట్లు చిన్నపాటి గాలికి కూలిపోయే స్థితిలో ఉంటాయి కాబట్టి అలాంటి చెట్లను కూడా గమనించి వెంటనే తొలగించాలని తెలిపారు. ఇకనైనా ప్రభుత్వం మొద్దునిద్ర వీడి రోడ్డు పక్కన ఉన్నటు వంటి ప్రమాదకరమైన చెట్లను తొలగించాలని డిమాండ్ చేశారు. లేదంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ట్ పట్టణ అధ్యక్షుడు గోపాల్‌ముదిరాజ్, మాజీ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్ ఉన్నారు.

పరిగి ఎమ్మెల్యేపై పోలీసులకు ఫిర్యాదు

ఎమ్మెల్యే పై కులకచర్ల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న బీజేపీ నాయకులు

కులకచర్ల, ఏప్రిల్ 18 : పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి ప్రధాని నరేంద్రమోదీపై అనుచిత వ్యాఖ్యలు చేసి దిష్టిబొమ్మలు దహనం చేయడం సిగ్గు చేటని సెంట్రల్ టెలికాం అడ్వైజరీ కమిటీ సభ్యుడు ఘనాపురం వెంకటయ్య అన్నారు. ఈ మేరకు శుక్రవారం బీజేపీ అధ్యక్షుడు గుడాల వెంకటేశ్, మండల నాయకుల ఆధ్వర్యంలో కులకచర్ల పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడీ విచారణ ఎదుర్కొంటున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ తప్పులను కప్పి పుచ్చుకునే ప్రయత్నంలో భాగంగా విచ్చలవిడిగా మోదీపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ దిష్టి బొమ్మలు దహనం చేయడం సిగ్గు చేటని విమర్శించారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు చంద్రలింగం, యాదయ్య, మండల ప్రధాన కార్యదర్శి హన్మంతు, కొండ అంజి, గిరిజన మోర్చా అధ్యక్షుడు మహేశ్, రామచంద్రయ్య, పోమాల నరేశ్, హరీశ్, సంతోశ్, దస్తయ్య, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

దోమ: ప్రధాని నరేంద్ర మోదీ దిష్టి బొమ్మ దహనం చేసిన వారిపై కేసు నమోదు చేయాలని దోమ మండల బీజేపీ నాయకులు శుక్రవారం దోమ పోలీసు స్టేషన్‌లో వినతి పత్రం అందజేశారు.కార్యక్రమంలో జె వెంకట్ రాములు, బాలు, అశోక్‌కుమార్, శ్రీనివాస్, నర్సింహులు, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

దోమ, ఏప్రిల్ 18 : దోమ మండల కేంద్రంలోని రాకొండ గ్రామంలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని డీసీఎంఎస్ అధికారి శామారెడ్డితో కలిసి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలి విజయ్‌కుమార్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి కొనుగోలు కేం ద్రాన్ని సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు రాఘవేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శాంతకుమార్, యాదయ్యగౌడ్, శ్రీకాంత్‌రెడ్డి, రమేశ్‌గౌడ్, చాపల శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, ఖాజామైనొద్దీన్ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

రైతులు దళారులను ఆశ్రయించవద్దు

దౌల్తాబాద్, ఏప్రిల్ 18: రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని దౌల్తాబాద్ పీఏసీఎస్ చైర్మన్ శేరి వెంకట్‌రెడ్డి అన్నారు.శుక్రవారం స్థానిక పీఏసీఎస్ గోదాం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు అందిస్తున్న మద్దతు ధర పొందాలంటే కచ్చితంగా కొనుగోలు కేంద్రాల్లో దాన్యం విక్రయించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ఏ గ్రేడ్ రకం రూ.2320, బి గ్రేడ్ రూ.2300 సన్నరకం వడ్లకు క్వింటల్ ఏ గ్రేడ్ రకానికి రూ.2320తో ప్రతి క్వింటల్‌కు రూ.500 చెల్లిస్తున్నట్లు తెలిపారు.

పుస్తె మెట్టెలు అందజేత..

దోమ, ఏప్రిల్ 18: మండల పరిధిలోని దొంగ ఎన్కెపల్లి గ్రామానికి చెందిన చాకలి అంజిలమ్మ కిష్టయ్య దంపతుల కుమార్తె వివాహానికి గ్రామ మాజీ సర్పంచ్ కొప్పుల శైలజావెంకట్‌రెడ్డి పుస్తె మెట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో జరిగే ప్రతి ఆడ బిడ్డ వివాహానికి తమవంతు సాయంగా పుస్తె మెట్టెలు అందజేస్తామన్నారు.

బాలికపై అసభ్యంగా ప్రవర్తించిన బాలుడు

బేగంపేట్ ఏప్రిల్ 18: ఆరు బయట ఆడకుంటున్న బాలికను గది లోపలికి తీసుకుపోయి ఓ బాలుడు అసభ్యంగా ప్రవర్తించాడు. ఈ ఘటన బేగంపేట పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ ప్రసాదరావు కథనం ప్రకారం.. అన్నానగర్ ప్రాంతానికి చెందిన బాలిక(9), గురువారం సాయంత్రం ఇంటి ముందు ఆడుకుంటుండగా అదే ప్రాంతంలో నివసించే బీహార్ రాష్ట్రానికి చెందిన బాలు డు(16) చాక్లెట్ ఇస్తానంటూ లోనికి తీసుకుపోయాడు. చేతులు కట్టేసి బాలిక పట్ల అసభ్యంగా వ్యవహరించాడు. బాలిక కేక లు వేస్తూ పారిపోయి తల్లిదండ్రులకు విష యం చెప్పింది. దీంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాలుడిపై పోక్సో కేసు నమోదు చేశామని, అతన్ని జ్యువైనల్ జస్టి స్ బోర్డు ముందు హాజరుపరుస్తామని ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

నేడు కరెంటు సరఫరా నిలిపివేత

పరిగి, ఏప్రిల్ 18 విద్యుత్ లైన్‌లలో మరమ్మతు పనులు, సబ్‌స్టేషన్‌లో నిర్వ హణ పనులు చేపట్టనుండడంతో 19వ తేదీన శనివారం ఉ. 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు పరిగి పట్ట ణంతో పాటు, సబ్‌స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వే యనున్నట్ల ట్రాన్స్‌కో ఏఈ ఆర్.హరిక్రిష్ణ తెలిపారు.

కిడ్నీ కేసు..శ్రీలంకకు లింక్

▪ విదేశాలలో మార్పిడి ముఠా ▪ కింగ్‌పిన్ పవన్ కోసం ఎల్ ఓసీ జారీ చేసిన రాచకొండ పోలీసులు

సిటీబ్యూరో, ఏప్రిల్ 18 (నమస్తే తెలంగాణ): అక్రమ కిడ్నీ మార్పిడి కేసులో నిందితులకు ఇతర రాష్ట్రాలతో పాటు శ్రీలంకకు కూడా లింక్‌లున్నట్లు రాచకొండ పోలీసులు గుర్తించారు. ఈ మేరకు పరారీలో ఉన్న కింగ్ పిన్ పవన్ కోసం ఎల్ఓసీ జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ కేసును సీఐడీకి అప్పగించేందుకు నిర్ణయించినా అధికారికంగా ఎలాంటి ఉత్తర్వులు జారీ కాకపోవడంతో ఈ కేసును రాచకొండ పోలీసులే దర్యా ప్తు పూర్తి చేసే అవకాశాలున్నాయి. ఈ కేసులో ఇప్పటి వరకు 13 మందిని సరూర్‌నగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రధాన సూత్రధారిగా భావిస్తున్న పవన్ శ్రీలంకలో ఎక్కడున్నాడు, ఎవరి వద్ద ఆశ్రయం పొందుతున్నాడు అనే అంశాలపై దృష్టి పెట్టారు. జనవరి 21వ తేదీన సరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని డాక్టర్స్ కాలనీలో అలకనంద దవాఖానాలో అక్రమంగా కిడ్నీల మార్పిడి జరుగుతుందని పోలీసులకు వచ్చిన సమాచారంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన వారే డోనీ, డోనర్లు ఉన్నారు. అయితే ఇదంతా అక్రమ పద్ధతిలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తుంది.

కిడ్నీ కావాల్సిన వారిని, కిడ్ని ఇచ్చే వారిని హైదరాబాద్ తీసుకొచ్చి గుట్టుచప్పుడు కాకుండా కిడ్నీ లు మారుస్తున్న ఘరాణా ముఠా గుట్టును పోలీసులు బయట పెట్టారు. పోలీసులకు వచ్చిన ఫిర్యాదుతో అలకనంద దవాఖానలో పోలీసుల సోదాలు నిర్వహించారు, ఆ సమయంలో ఇద్దరు డోనర్లు, ఇద్దరు రిసీవర్లు ఉండడంతో వారిని గాంధీ దవాఖానకు తరలించారు. ఈ కిడ్నీ మార్పిడి రాకెట్ వెనుక ఉన్న వారిని గుర్తించారు. జీవన్ దాన్‌తో పాటు ఇతరాత్ర మార్గాల ద్వారా కిడ్నీ అవసరమైన బిగ్ షాట్స్‌ను గుర్తించడం, పేదరికంలో ఉంటూ డబ్బు అవసరమైన వారిని గుర్తించి కిడ్నీ ఇచ్చేందుకు ఒప్పిస్తున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడయ్యింది. ఒకో కిడ్నీ మార్పిడికి రూ.55 లక్షల నుంచి రూ. 60 లక్షల వరకు చేతులు మారుతుండగా అందులో రూ. 5 లక్షల వరకే కిడ్నీ ఇచ్చే వారికి అందుతున్నాయని, మిగతావి డాక్టర్లు, ఏజెంట్లు, ఆపరేషన్ థియేటర్ నిర్వాహకులు, దవాఖాన నిర్వాహకులు ఇలా పంచుకుంటున్నట్లు



పోలీసుల విచారణలో తేలింది. ఈ కేసులో జనవరి 25వ తేదీన అలకనంద దవాఖాన నిర్వాహకుడు సుమంత్ ఈ వ్యవహారంలో కీలకంగావ్యవహరించిన జనరల్ సర్జన్ సిద్దంశెట్టి అవినాష్, దళారులు ప్రదీప్, సూరజ్ మిశ్రా, మెడికల్ అసిస్టెంట్స్ గోపి, రమావత్ రవి, రవీందర్, హరీష్, సాయిలను అరెస్ట్ చేశా రు. కిడ్నీ అక్రమ దందాలో కీలకంగా వైజాగ్‌కు చెందిన పవన్ వ్యవహరిస్తున్నట్లు విచారణలో బయటపడింది. ఇతడి కోసం పోలీసులు గాలింపు చేపట్టడంతో శ్రీలంకలో తలదాచుకున్నట్లు తెలిసింది.

గతంలో శ్రీలంకలో అక్రమ కిడ్నీ రాకెట్ల దందాను పవన్ నిర్వహించాడు. ఇందులో భాగంగా రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన వారితో పాటు తమిళనాడు, కర్ణాటకకు చెందిన వారికి కిడ్నీ మార్పిడి అవసరమైందంటే శ్రీలంకకు తీసికెళ్లి మార్పిడి చేసేవారు. ఈ క్రమంలోనే అక్కడ ఉన్న దవాఖానలు, వైద్యులు, కిడ్నీ మార్పిడి రాకెట్‌తో పవన్‌కు మంచి సంబంధాలున్నాయి. ఇందులో భాగంగానే ఇక్కడ కేసు కాగానే పవన్ శ్రీలంకకు వెళ్లి తలదాచుకున్నాడని పోలీసులు భావిస్తున్నారు.

కిడ్నీ ఎవరికి అవసరం..!

కిడ్నీ రాకెట్‌లో కీలక సూత్రధారిగా ఉన్న పవన్ 2022లో మియాపూర్ ప్రాంతంలో ఒక దవాఖానను నిర్వహించాడు. అదే సమయంలో కిడ్నీల అక్రమ మార్పిడి వ్యవహారంలో పవన్ కీలక పాత్ర పోషించాడు. ఈ క్రమంలో ఏపీలో కిడ్నీల రాకెట్‌కు సంబంధించి 2023లో కేసు నమోదైయింది. ఈ కేసులో పవన్, పూర్ణ, రాజశేఖర్‌లు అరెస్టయ్యారు. ఈ కేసులో బెయిల్‌పై బయటకు వచ్చిన తర్వాత పవన్ నేరుగా కిడ్నీ అవసరమైన వారిని గుర్తించడం, డోనర్లను గుర్తించడం, కావాల్సిన దవాఖానాలను వెతికిపెట్టేందుకు తన నెట్‌వర్క్‌ను విస్తరించాడు. దీంతో 2022 నుంచి హైదరాబాద్‌లోని జననీ, అరుణ, అలకనంద దవాఖానాలో 2025 వరకు భారీ సంఖ్యలో కిడ్నీ మార్పిడీలు నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించారు. ఈ ముఠాలకు పవ న్ సూత్రదారిగా వ్యవహరిస్తూ కిడ్నీల దందా నిర్వహించినట్లు పోలీసుల దర్యాప్తులో వెలుగులోకి వచ్చింది. ఇదిలా ఉండగా కిడ్నీ అవసరం ఎవరికి ఉంది అనే విషయాలను గుర్తించేందుకు ఈ ముఠా కొందరకు వైద్యుల సహాయం కూడా తీసుకున్నట్లు విచారణలో బయటపడింది. అయితే వైద్యుల వద్ద నుంచి కిడ్నీ అవసరం ఎవరికుందనే సమాచారాన్ని తీసుకుంటున్నట్లు పోలీసుల విచారణలో బయటపడింది. అయితే ఇదంతా కర్ణాటక, తమిళనాడులోనే ఈ నెట్‌వర్క్ పనిచేస్తుందని, హైదరాబాద్‌లో కేవలం దవాఖానలలోని ఆపరేషన్ థియేటర్లను వాడుకున్నారని పోలీసుల విచారణలో బయటపడింది.

అయితే కీలక నిందితుడి దొరికితే ఈ కేసులో ఇంకా ఎవరికైన సంబంధాలున్నాయా అనే సమాచారం కూడా వస్తుందని పోలీసులు భావిస్తున్నారు. కాగా ఇతర రాష్ట్రాలతో ముడిపడి ఉండడం, కీల క నిందితుడు విదేశాలకు పారిపోవడంతో ఈ కేసును రాష్ట్ర ప్రభుత్వం సీఐడీకి బదిలీ చేస్తుందని అందరు భావించారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వంలోని ఓ మంత్రి సైతం కేసును సీఐడీకి బదిలీ చేస్తామన్నారు.

అయితే మూడు నెలలవుతున్నా ఇప్పటి వరకు ఎలాంటి ఆదేశాలు పోలీసులకు అందలేదు. దీంతో రాచకొండ పోలీసులే ఈ కేసు విచారణను పూర్తి చేయనున్నారు. కీలక నిందితుడు పవన్‌ను పట్టుకుంటేనే ఈ కేసు దర్యాప్తు పూర్తి అయ్యేందుకు అవకాశముంటుంది.

అయ్ బాబోయ్.. ఈ బస్సులో ప్రయాణమా..

వెంగళరావునగర్, ఏప్రిల్ 18 : అరిగిన బస్సు టైర్లు.. పని చేయని ఏసీ.. బస్సంతా దుర్గంధభరితం..హైదరాబాద్ నుంచి గోవాకు బయలుదేరిన డొక్కు బస్సులోని ప్రయాణికులు ఆందోళనకు దిగారు. బుక్ చేసిన బస్సు కాకుండా మరో బస్సులో ఎక్కించి మోసానికి పాల్పడ్డారంటూ తరుణి బస్సు ఆపరేటర్ తో వాగ్వాదానికి దిగారు. ఎల్బీనగర్ నుంచి గోవాకు వెళ్లే 25 మంది ప్రయాణికులు ఆందోళనకు దిగారు. బాధితులు, పోలీసుల కథనం ప్రకా రం.. హైదరాబాద్ నుంచి గోవాకు ఏప్రిల్ 17వ తేదీన వెళ్లేందుకు ఏసీ బస్సును రెడ్ బస్ యాప్ ద్వారా కొంతమంది నేరుగా మరి కొందరు తరుణి లాజిస్టిక్స్ ను 25 మంది ప్రయాణికులు టికెట్ రిజర్వేషన్ చేసుకున్నారు. హైదరాబాద్ నుంచి గోవాకు ఏసీ బస్ టిక్కెట్ రూ.1543 వసూలు చేశారు. ఈ నెల 17వ తేదీ రాత్రి 10 గంటల సమయానికి ఎల్బీనగర్ నుంచి బస్సు బయలుదేరింది. బస్సు లో ఏసీ కండిషన్ వ్యవస్థ లేదు. ఇంజన్ ఆయిల్ నుంచి లీకేజితోపాటు తీవ్ర దుర్గంధం వస్తుండటంతో ఎస్ఆర్‌నగర్ మెట్రో స్టేషన్ వద్ద బస్సు ఆపి కిందకు దిగారు. బస్సు టైర్లు అరిగిపోయి ఉన్నాయి. అత్యంత ప్రమాదభరితంగా బస్సు ఉండటంతో ట్రా వెల్స్ బస్సు ఆపరేటర్‌తో ప్రయాణికులు ఆందోళనకు దిగారు. ఎంపి45 జడ్ఈ 7529 బస్సు నెంబర్ టిక్కెట్ ఉందని..కానీ మరో బస్సు ఎంపి 45 జడ్ఈ7505 బస్సులో ప్రయాణికుల్ని ఎక్కించారని వాపోయారు. తరుణి ట్రావెల్స్ నిర్వాహణ లోపం, మోసంపై నిలదీశారు. బస్సులో భద్రతా ప్రమాణాలను గాలికి వదిలేశారని, తరుణి ట్రాన్స్ అండ్ లాజిస్టిక్స్ పై చర్యలు తీసుకోవాలని, లోపభూయిష్టమైన రెడ్ బస్ యాప్ నిర్వాహకులు బాధ్యత లేకుండా వ్యవహరించారని సిద్దిపేటకు చెందిన ఐటీ ఉద్యోగి ఎం.మహేష్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. జీరో ఎఫ్ఐఆర్ కేసును నమో దు చేసి ఎల్బీనగర్ కు కేసును బదిలీ చేస్తున్నామని మధురానగర్ ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు. కొంత మంది ప్రయాణికులు మరో బస్సు బక్ చేసుకున్నారని మరి కొందరు రూఫండ్ ఇప్పించాలని ప్రయాణికులు వెళ్లిపోయారని ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

చిన్నారిని కాపాడిన ఫైర్ సిబ్బంది

బాలికను కాపాడిన ముషీరాబాద్ ఫైర్ స్టేషన్ సిబ్బంది

బన్సీలాల్ పేట్, ఏప్రిల్ 18 : ప్రమాదవశాత్తు నాలుగో అం తస్తు బాల్కనీలో చిక్కుకున్న బాలికను ఫైర్ సిబ్బంది కాపాడారు. ముషీరాబాద్ మెయిన్ రోడ్ లో గాంధీ ఆసుపత్రి ఎదురుగా ఉన్న విజేత సంజీవని అపార్ట్ మెంట్ లోని నాలుగో అంతస్తులో శుక్రవారం సాయంత్రం ఓ రెండేళ్ల బాలిక బాల్కనీలో చిక్కుకున్నది. మూసుకున్న తలుపు త